క్లుప్తంగా

అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లో చేరికలు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

కేతేపల్లి : పేదల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల వారు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని కొప్పోలు గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు మట్టిపల్లి నాగరాజు ఆధ్వర్యంలో గురువారం నకిరేకల్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని అన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో కొరివి నాగరాజు, జటంగి లింగస్వామి, ఉప్పుల శంకర్, జటంగి సతీష్, చలకాని రాజు, గుండాల లచ్చమ్మ, గుండాల దేవమ్మ, గుండాల లింగయ్య, చలకాని సైదులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కల్లు భిక్షంరెడ్డి, నంద్యాల సైదిరెడ్డి, ఉప్పల జాను, ఉప్పల సైదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభం

మర్రిగూడ : మండలంలోని కమ్మగూడ గ్రామ శ్మశానవాటిక ప్రహరీ నిర్మాణ పనులను గురువారం సర్పంచ్ మర్నేని నిర్మలతో కలిసి ఎంపీటీసీ సిలివేరు విష్ణు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం (ఎంపీటీసీ) నిధులు రూ.3లక్షలతో పనులను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చిన్నయ్య, మర్నేని దామియన్, జోజి అర్లయ్య, జాకోబు, మేల్కి లూర్దయ్య, సాగర్, ప్రకాశ్, శౌరయ్య పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

మునుగోడు: విద్యుదాఘాతానికి గురై ఓ రైతుకు చెందిన పాడిగేదె మృతి చెందిన సంఘటన మండలంలోని గుండ్లోరిగూడెంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. అదే గ్రామానికి చెందిన బొల్లం సైదులు తన పాడిగేదెను వ్యవసాయ భూమిలో గురువారం మేపుతుండగా విద్యుత్ స్తంభానికి కట్టిన బిగి తీగకు షాక్ వచ్చి దానిని పక్కనే గడ్డిమేస్తున్న గేదెకు తాకింది. దీంతో ఆ గేదె అక్కడికక్కడే మృతి చెందింది.

శాలిగౌరారంలో భారీ వర్షం

శాలిగౌరారం : మండలంలోని పలు గ్రామాల్లో గురువారం సాయంత్రం బలమైన ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు గంటసేపు ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు వరదలా ప్రవహించింది. ఈదురు గాలుల వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్ : మండలంలో గురువారం అరగంటకు పైగా వర్షం కురిసింది. నెల రోజులుగా ఎండ తీవ్రతతో ఇబ్బంది పడిన ప్రజలు వర్షం కురిసి వాతావరణం చల్లబడడంతో ఉపశమనం పొందారు. ఈదురుగాలులతో కురిసిన వర్షంతో పలుచోట్ల చెట్లు కూలి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. కురుమర్తి గ్రామ శివారులో రోడ్డు వెంబడి వెన్న చెట్లు కూలడంతో మండలకేంద్రం నుంచి కురుమర్తి గ్రామానికి గంటపాటు రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామస్తులు ట్రాక్టర్ సాయంతో చెట్లను తొలగించడంతో వాహనాల రాకపోకలు కొనసాగాయి.

నాంపల్లిలో..

నాంపల్లి : మండల కేంద్రంలో గురువారం మోస్తరు వర్షం కురిసింది. మండల కేంద్రంలోని ప్రధాన రహదారి అంబేద్కర్ చౌరస్తాలో గుంతల్లో నీరు నిలిచి వాహనదారులు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

మర్రిగూడలో ..

మర్రిగూడ : మండల వ్యాప్తంగా గురువారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఎడతెరపి లేకుండా ముసురు కురిసింది. పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది.

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

నార్కట్‌పల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో పరిశీలించి మాట్లాడారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో శిలాఫలకాలే తప్ప నిధులు ఇవ్వలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవం జరుపుకున్నారు కానీ అన్ని పాఠశాలల్లో అనేక సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని అన్నారు. విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు సకాలంలో అందించడంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదన్నారు. అమరవీరుల దినోత్సవం సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు విద్యార్థులతో కలిసి ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ మండల కార్యదర్శి ఆమనగంటి వేణు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆమనగంటి గోపి, మండల అధ్యక్షులు అరుణ్, కొర్ర సైదానాయక్, వంశీ, శివ ఉన్నారు.

అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ

- ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం

చండూరు: అమర వీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ ఏర్పాటైందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా చండూరులో అమరవీరులకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంతచారి, వేణుగోపాల్ రెడ్డి ముఖ్య భూమిక పోషించారన్నారు. అదేవిధంగా కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ, కౌన్సిలర్లు తోకల వెంకన్న, అన్నెపర్తి శేఖర్, కోడి వెంకన్న, యాదయ్య, గుంటి వెంకటేశం, చిలుకూరి రాధిక శ్రీనివాస్, బొమ్మరబోయిన వెంకన్న, భూతరాజు దశరథ, సుదర్శన్, కమిషనర్ మొయిజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

నకిరేకల్ : సీఎం కేసీఆర్ పోరాట పటిమ, అమరవీరులు త్యాగ ఫలంతో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందుతున్నాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం నకిరేకల్‌లో నిర్వహించినఅమవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను, నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను స్థానిక ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమం ముగింపు సమయంలో మంత్రి జగదీశ్‌రెడ్డి హాజరై ఉద్యమకారులను సన్మానించి, వారితో సంహపంక్తి భోజనం చేశారు. మున్సిపల్ చైర్మన్లు రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీలు మాద ధనలక్ష్మీ, బలరాం, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, ప్రముఖ డాక్టర్ రాపోలు రఘునందన్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, సైదిరెడ్డి పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో..

నల్లగొండ రూరల్ : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్థానిక మహిళ డిగ్రీ కళాశాలలో అమరులకు నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్‌పాల్ ఘన శ్యాం, అధ్యాపకులు మంజుల, జ్యోతి, అరుణ, అపర్ణ, సునిత, దేవవాని, యాదగిరి, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ కార్యాలయంలో..

నల్లగొండ టూటౌన్ : అమరుల త్యాగాలతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. గురువారం నీలగిరి మున్సిపాలిటీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అమరుల సంస్మరణ ప్రత్యేక సమావేశం చైర్మన్ మందడి సైదిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల త్యాగాలను తెలంగాణ సమాజం ఎప్పటికి మరువదన్నారు. ముందుగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సమావేశంలో కమిషనర్ రమణాచారి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ సభ్యులు బండారు ప్రసాద్, కర్నాటి కరుణాకర్‌రెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, మున్సిపల్ ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి, డీఈలు వెంకన్న, అశోక్, నరసింహారెడ్డి, ఇతర అధికారులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.


నకిరేకల్ : ఉద్యమకారులను సన్మానిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి


చండూరులో అమరవీరులకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

కనగల్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమరుల చిత్రపటాలకు ఎంపీపీ కరీంపాష పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, చినమాదారం ఎంపీటీసీ రాజు పాల్గొన్నారు.

తిప్పర్తి మండలంలో..

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండల పరిషత్ కార్యాలయంలో అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా మౌనం పాటించి అమరులకు నివాళులర్పించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఐదుగురు లబ్ధిదారులకు మంజూరైన రుణాలను ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మిలింగారావు అందజేశారు. ఎంపీడీఓ పి.మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, మామిడాల ఎంపీటీసీ కొత్తపల్లి సిరివెన్నెలఈదయ్య పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అమరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. మునుగోడు చౌరస్తా వద్ద అమరవీరుల స్తూపం ఏర్పాటు చేయాలని, మసీదు ముందుగా ఉన్న ఖాళీ స్థలం గ్రామ కంఠం పరిధిలోకి తీసుకురావాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యాదగిరి, డిప్యూటీ తహసీల్దారు మురళీమోహన్ పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సన్మానం

అమ్మనబోలు గ్రామ పంచాయతీలో తెలంగాణ ఉద్యమకారులను పంచాయతీ పాలక మండలి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు. ముందుగా తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు ఎస్‌కే యూనిస్, సర్పంచ్ వరలక్ష్మిరాంరెడ్డి, ఉప సర్పంచ్ జాన్‌రెడ్డి, ఎంపీటీసీ సైదులు, జెక్రిపోతుల రమేష్ గౌడ్, గిన్నెల శివప్రసాద్‌చారి, పజ్జూరి నర్సిరెడ్డి, శ్రీనివాస్, బైరాజ్‌కుమార్ తదితరులున్నారు.


జిల్లా కేంద్రంలో ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

చిట్యాలలో..

చిట్యాల : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం చిట్యాలలో తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిచారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపానికి చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషన్ మందడి రామదుర్గారెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, జిట్ట పద్మ బోందయ్య, శిలివేరు మౌనిక శేఖర్, జమాండ్ల జయమ్మ శ్రీనివాస్‌రెడ్డి, కోనేటి కృష్ణ, పాటి మాధవరెడ్డి, జమీరోద్దిన్, రుద్రవరం పద్మ యాదయ్య, సల్మా పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరులకు నివాళులర్పించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఉద్యమకారులను ఆయా గ్రామ సర్పంచ్‌లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జెడ్పీటీసీ తరాల బలరాములు, ఎంపీడీఓ పోరెళ్ల సునిత, ఎంపీఓ అథర్ ఫర్వేజ్, డీటీ సుకన్య, ఆర్ఐ కుమార్‌రెడ్డి, సూపరింటెండెంట్ చలపతి, వైద్యాధికారి శ్వేత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, ఏపీఓ రామ్మోహన్ పాల్గొన్నారు.

శాలిగౌరారం : రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు గురువారం ముగిశాయి. ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జెడ్పీటీసీ ఎర్ర రణీల, మార్కెట్ చైర్మన్ మామిడి తేజస్వి, సింగిల్ విండో చైర్మన్ తాళ్ళూరి మురళి, వైస్ ఎంపీపీ కందుల అనిత, తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

చండూరు, గట్టుప్పల మండలాల్లో..

చండూరు : గట్టుప్పల, చండూరు మండలాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో చండూరు ఎంపీపీ పల్లె కళ్యాణి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మునుగోడు : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. అమరవీరుల ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు. ఎంపీపీ కర్నాటి స్వామి, ఎంపీడీఓ ఆర్.భాస్కర్, సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఎంపీటీసీలు బొడ్డు శ్రావణి నాగరాజుగౌడ్, ఈద నిర్మలశరత్‌బాబు, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అమరవీరులకు నివాళులర్పించి మౌనం పాటించారు. ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, ఎంపీఓ ఝాన్సీ, లెంకలపల్లి, దామెరబీమనపల్లి ఎంపీటీసీలు ఏర్పుల శ్రీశైలం, సిలివేరు విష్ణు, దాసరి మమతగోపాల్, పీఏసీఎస్ చైర్మన్ పందుల యాదయ్యగౌడ్, ఏఓ స్పందన, పీఆర్ ఏఈ యశ్వంత్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, ఏపీఓ వెంకటేశం పాల్గొన్నారు.

నాంపల్లి : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతారవీందర్‌రెడ్డి, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ శేషుకుమార్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.


నార్కట్‌పల్లి : అమరవీరులకు నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


కనగల్ : అమరుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఎంపీపీ కరీంపాష


చిట్యాల : అమరవీరులకు నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ చినవెంకట్‌రెడ్డి


అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నీలగిరి మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి


మర్రిగూడ : ఎంపీడీఓ కార్యాలయంలో..


కట్టంగూర్ ఎంపీడీఓ కార్యాలయంలో..


శాలిగౌరారం : గురుజాల గ్రామంలో ..


నాంపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో..

చేనేత కార్మికులకు పరికరాల పంపిణీ


పరికరాలను అందజేస్తున్న చేనేత క్లస్టర్ డైరెక్టర్ మీనాక్షి

చండూరు : మున్సిపల్ కేంద్రం పరిధిలోని చేనేత సహకార సంఘం కార్మికులకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన స్టాండ్ మగ్గాలు, జకాటు మగ్గాలు, ఇతర సామగ్రిని చేనేత క్లస్టర్ డైరెక్టర్ మీనాక్షి గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు జూలూరు శ్రీనివాసులు, కర్నాటి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు రాపోలు లక్ష్మయ్య, కోశాధికారి రావిరాల ఓంకారం, డైరెక్టర్ చిట్టిపోలు వెంకటేశం, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కుర్చీలు, టేబుళ్లు బహూకరణ


కుర్చీలు, టేబుళ్లు అందజేస్తున్న దాతలు

శాలిగౌరారం : మండల కేంద్రంలో గల భవిత కేంద్రానికి దివ్యాంగ విద్యార్థుల అవసరాలు తీర్చేందుకు శాలిగౌరారంకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు దాచవరం జగదీశ్ బాబు, హైదరాబాద్‌కు చెందిన చక్రవర్తి శ్రీదేవి, ఆంజనేయులు కలిసి ఎనిమిది కుర్చీలు, టేబుళ్లు గురువారం బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగయ్య, జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ప్రత్యేక అవసరాల కేంద్రం ఉపాధ్యాయులు గీత, భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలి


ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తున్న ఉద్యోగులు

నాంపల్లి : మండల కేంద్రంలో 1998 సంవత్సరంలో ఉద్యోగుల సంఘం భవనానికి ఉద్యోగులు కొనుగోలు చేసిన స్థలంలో అక్రమ నిర్మాణాలు నిలిపివేసి ఆ స్థలాన్ని తిరిగి ఉద్యోగులకు కేటాయించాలని కోరుతూ టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ గురువారం నాంపల్లి పంచాయతీ కార్యదర్శి ఎండీ సత్తార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని ఉద్యోగులు బ్యానర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గేర నర్సింహ మాట్లాడుతూ గతంలో పనిచేసిన ఉద్యోగులు రిటైర్డ్, బదిలీ కావడంతో గ్రామ పంచాయతీకి ఉద్యోగులు కొనుగోలు చేసిన 360 గజాల స్థలాన్ని అప్పగించారని తెలిపారు. ఆ స్థలాన్ని కొందరు అక్రమంగా కొనుగోలు చేసి, తప్పుడు పత్రాలు తయారు చేసి ఎలాంటి అనుమతి లేకుండా నిర్మాణం చేపడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు సిలువేరు నారాయణ, జంపాల అనిల్ కుమార్, విశాల్‌కుమార్, కత్తి కృష్ణారెడ్డి, సైదయ్య, కృష్ణయ్య, సతీష్‌కుమార్, వెంకటయ్య, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో బీజేపీకి మద్దతివ్వాలి

చిట్యాల : అవినీతి రహిత పాలనకుగాను ప్రజలంతా రాబోయే ఎన్నికల్లో బీజేపీకి మద్దతివ్వాలని నకిరేకల్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ మైల నర్సింహ కోరారు. గుండ్రాంపల్లి గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మహాజన్ సంపర్క్ అభియాన్ ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచార కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు గరిషె నరేష్, బూత్ అధ్యక్షులు రాచకొండ నరేష్, గరిషే లింగస్వామి, ఉప సర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, వార్డు సభ్యులు గరిషె శ్రీను, మైల పరమేష్, సోమనగోని నర్సింహ, అన్నెబోయిన స్వామి, నీల నర్సింహ, రెడపాక రాజశేఖర్, కళ్ళెం రమేష్ పాల్గొన్నారు.

నీలగిరిలో ఇంటింటికీ బీజేపీ

నల్లగొండ టూటౌన్ : కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం నీలగిరి పట్టణంలోని పలు వార్డుల్లో బీజేపీ నాయకులు ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. మోదీ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లలో ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. 36వ వార్డులో పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, పార్టీ పట్టణ అధ్యక్షుడు మొరిశెట్టి నాగేశ్వర్‌రావు, 19వ వార్డులో పార్టీ సీనియర్ నేత గోలి మధుసూదన్‌రెడ్డి, వార్డు నాయకుడు పగిడి మహేష్, 48వ వార్డులో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, 11వ వార్డులో స్థానిక కౌన్సిలర్ కంకణాల లక్ష్మమ్మ, కంకణాల నాగిరెడ్డి, తదితరులు ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నకిరేకల్ : కేంద్రంలో మోదీ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని చందంపల్లి గ్రామంలో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వెంకన్న, యానాల శ్రీనివాస్‌రెడ్డి, గుడుగుంట్ల సాయన్న, బుడిగే సైదులు, చెనగాని రాములు పాల్గొన్నారు.

కేతేపల్లిలో..

కేతేపల్లి : మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం కేతేపల్లిలో బీజేపీ నాయకులు ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా నాయకుడు తాడోజు నర్సింహాచారి ఆధ్వర్యంలో గ్రామంలోని 297 బూత్‌లో ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు అయితగోని అనిత, సమ్మెట రాఘవ పాల్గొన్నారు.


నల్లగొండలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు


చిట్యాల : గుండ్రాంపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు


కేతేపల్లిలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న బీజేపీ నాయకులు

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం


కేతేపల్లి : సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


నకిరేకల్ : దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నకిరేకల్ : దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ నేత దైద రవీందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గురువారం నకిరేకల్‌లో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. మున్సిపల్ కౌన్సిలర్లు గాజుల సుకన్య,శ్రీనివాస్, దైద స్వప్న, నాయకులు దుబ్బాక యాదగిరిరెడ్డి, యూసఫ్, అబ్దుల్ మాజీద్, వంటిపాక నాగయ్య, చెనగాని రాజశేఖర్, నర్సింగ్ మహేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నకిరేకల్‌లో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గునగంటి రాజు, కొత్తపల్లి సైదులు,, సమ్మెట నాగరాజు, శ్రీను, కొత్తపల్లి యల్లయ్య, పందుల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

చండూరు : చండూరు మండల కేంద్రంలో టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం పది తలల ముఖ్య మంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నిధులతో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దారు అర్చనారెడ్డికి అందించారు. ముందుగా చౌటుప్పల్ నుంచి చండూరు వరకు ర్యాలీ నిర్వహించారు. కోడి గిరిబాబు, భాస్కర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరిట బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా ధనాన్ని వృథా చేస్తోందని ఆరోపిస్తూ టీపీసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గురువారం కేతేపల్లిలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య, దైద రవీందర్, వేదాసు శ్రీధర్, టీపీసీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ.యూసుఫ్‌జానీ, కేతేపల్లి పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సూచనలు విధిగా పాటించాలి

మునుగోడు : క్షయ, బోధకాల వ్యాధిగ్రస్తులు వైద్యులు ఇచ్చే సూచనలు విధిగా పాటించాలని ఎంపీపీ కర్నాటి స్వామి అన్నారు. మండలంలోని వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అందించిన మందులను గురువారం స్థానిక ఆస్పత్రిలో ఎంపీపీ పంపిణీ చేసి మాట్లాడారు. సర్పంచ్ మిర్యాల వెంకన్న, డాక్టర్ అజ్వార్, మాధురి, ఆదిత్య పాల్గొన్నారు.

రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

మాడుగులపల్లి : ప్రమాదవశాత్తు మృతి చెందిన గొర్రెల, మేకల పెంపకందారుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని గొర్రెల పెంపకందారుల సహకార సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. మండలంలోని కుక్కడం గ్రామంలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఇటీవల మండలంలోని పాములపాడు గ్రామంలో పిడుగుపాటుకు మృతి చెందిన గోపి కుటుంబాన్ని సర్కారు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట లెంకల నాగరాజు, చింతకాయల వెంకటేశ్వర్లు, ఊరుబండి శంకర్ యాదవ్, వినీత్ యాదవ్, కోటేష్ యాదవ్, సైదులు యాదవ్, నాగరాజు యాదవ్, మల్లికార్జున్‌యాదవ్ ఉన్నారు.

పొంగులేటికి స్వాగతం పలికిన కాంగ్రెస్ నేతలు

కట్టంగూర్ : హైదరాబాద్ నుంచి ఖమ్మం వెళుతున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కట్టంగూర్‌లో కాంగ్రెస్ నాయకులు గురువారం స్వాగతం పలికారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మాద లింగస్వామి, చింత వెంకటనర్సయ్య, చెరుకు యాదగిరి, రెడ్డిపల్లి స్వామి, శంకర్, నర్సింహ పాల్గొన్నారు.

ఎల్‌వీ ప్రసాద్ ఆస్పత్రికి కళ్లు దానం

నార్కట్‌పల్లి : మండలంలోని శాపల్లి గ్రామానికి చెందిన నిమ్మనగోటి శంకర్ గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కోరిక మేరకు హైదరాబాదులోని ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి శంకర్ కళ్లను దానం చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.